దీక్షలో మాట్లాడుతున్న విశ్రాంత ఆచార్యుడు తాటికొండ వెంకటరాజయ్య

సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

జనగామ చౌరస్తా, డిసెంబర్ 17 : సమగ్ర శిక్షా ఉద్యోగులను (ఎస్‌ఎస్‌ఏ) రెగ్యులరైజ్ చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యుడు తాటికొండ వెంకట రాజయ్య అన్నారు. కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి ఎనిమిదో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా హైకోర్టు అడ్వకేట్ జక్కుల కృష్ణ, పండిత పరిషత్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ క్రాంతికృష్ణ హాజరై మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వెంకట రాజయ్య మాట్లాడుతూ ఎస్‌ఎస్‌ఏ, కేజీబీవీ ఉద్యోగులు చేస్తున్న సమ్మె న్యాయమైందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి వీరికిచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఉద్యోగ భద్రత, పేస్కేల్ వర్తింపజేయాలన్నారు. కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి రమేశ్, ప్రధాన కార్యదర్శి బైరగోని దయాకర్‌గౌడ్, కోశాధికారి గోలి రవిందర్‌రెడ్డి, గోరంట్ల యాదగిరి, ఎండబట్ల శ్రీనివాస్, పండిత పరిషత్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు శేషు కుమార్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు శాగ రవి తదితరులు పాల్గొన్నారు.

టీజీపీఎస్సీకి గ్రూప్-2 జవాబు పత్రాల తరలింపు

జనగామ చౌరస్తా, డిసెంబర్ 17 : జిల్లాలో ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించిన గ్రూప్-2 ప్రవేశ పరీక్ష పేపర్ 1, 2, 3, 4 జవాబు పత్రాలను మంగళవారం కలెక్టరేట్ స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలీసు బందోబస్తు నడుమ ప్రత్యేక వాహనాల్లో హైదరాబాద్‌లోని టీజీపీఎస్సీ కార్యాలయానికి తరలించారు. అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్, ఆర్డీవో గోపీరామ్, ఏసీపీ పార్థసారథి, గ్రూప్ పరీక్షల జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ నర్సయ్య, కలెక్టరేట్ ఏవో మన్సూరీ పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలి

బచ్చన్నపేట, డిసెంబర్ 17 : వ్యవసాయ బోరుబావులు, పంపుసెట్ల విద్యుత్ ఛార్జీలను రైతులు సకాలంలో చెల్లించి సంస్థకు సహకరించాలని మండల ఏఈ రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని పోచన్నపేటలో చేపట్టిన విద్యుత్ బిల్లుల వసూలు కార్యక్రమాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు.

పద్మశాలి సంఘం విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా సుధాకర్

పాలకుర్తి, డిసెంబర్ 17: పద్మశాలి సంఘం విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన మేడారపు సుధాకర్‌ను నియమించారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజుకుమార్ మంగళవారం నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. సుధాకర్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. మరోవైపు మండల కేంద్రానికి చెందిన పెనుగొండ రమేశ్‌ను పద్మశాలీ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించారు.

బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ల నియామకం

నర్మెట, డిసెంబర్ 17: జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని హన్మంతాపూర్‌కు చెందిన హెండిగ హరికృష్ణ, నర్మెటకు చెందిన గాదర ప్రభాకర్‌ను సోషల్‌మీడియా మండల కోఆర్డినేటర్లుగా, ఎస్సీ సెల్ నర్మెట గ్రామ అధ్యక్షుడిగా పులి సురేశ్‌ను నియమించారు. ఈ మేరకు ఆ పార్టీ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్ మంగళవారం నియామకపు పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నర్మెట, తరిగొప్పుల మండల కోఆర్డినేటర్ పెద్ది రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, మాజీ జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు నీరేటి సుధాకర్, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు ఆమెడపు కమలాకర్‌రెడ్డి, గుడికందుల నరహరి, నర్ర వెంకటరమణారెడ్డి, మంకెన ఆగిరెడ్డి, బానోత్ శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

రఘునాథపల్లి, డిసెంబర్ 17: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున్‌రావు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి కమల్‌హాసన్‌తో వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలు పెంచాలని ఆయన వైద్యులను కోరారు. పీహెచ్‌సీలో 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు. యూనాని వైద్యులు రజియా సుల్తానా, సీసీ ప్రభాకర్, సూపర్‌వైజర్స్ సులోచన, సునీత, వికారుద్దీన్ పాల్గొన్నారు.

గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలి

జనగామ చౌరస్తా, డిసెంబర్ 17 : గ్రంథాలయాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. మంగళవారం వీవర్స్ కాలనీలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో సొంత, అద్దె భవనాలు కలిగిన గ్రంథాలయాలు, వాటిలో ఫర్నీచర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయ సెక్రెటరీ సుధీర్, లైబ్రేరియన్లు రాంచందర్ నాయక్, కృష్ణ, కాంగ్రెస్ నాయకుడు లోనె శ్రావణ్ పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయాన్ని ఏడాదిలోగా నిర్మిస్తాం

కొడకండ్ల, డిసెంబర్ 17 : మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల జర్నలిస్ట్ కాలనీ హిల్స్‌పై లక్ష్మీనర్సింహస్వామి ఆలయం పక్కన చేపట్టిన అయ్యప్ప ఆలయాన్ని ఏడాదిలోగా నిర్మిస్తామని ట్రస్ట్ చైర్మన్ ఆంజనేయులు తెలిపారు. ఆలయానికి సంబంధించిన ట్రస్టును హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి పేరిట మంగళవారం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించారు. భక్తులు ఆలయ నిర్మాణానికి విరాళాలు అందించాలని ఆయన కోరారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

పాలకుర్తి, డిసెంబర్ 17: మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గుగులోత్ భీమ్‌లాల్(21) ఇటీవల ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, దవాఖానలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. మృతదేహాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సందర్శించి నివాళులర్పించారు. భీమ్‌లాల్ కుటుంబాన్ని ఆదుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం వాకిటి మల్లారెడ్డి దశదిన కర్మకు హాజరై నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

జనగామలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న పోకల జమున

నర్మెట, తరిగొప్పుల మండల కేంద్రాల్లో అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

రఘునాథపల్లి, లింగాలఘనపురంలో నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

లగచర్ల రైతులపై సీఎం రేవంత్‌రెడ్డి దమనకాండ

అక్రమ కేసులను ఎత్తేసి రైతులను జైలు నుంచి విడుదల చేయాలి : బీఆర్‌ఎస్

జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాల అందజేత

స్టేషన్‌ఘన్‌పూర్, జఫర్‌గఢ్, కొడకండ్ల, బచ్చన్నపేట మండల కేంద్రాల్లో అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు ఇచ్చి నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

జనగామ, డిసెంబర్ 17(నమస్తే తెలంగాణ) : లగచర్ల రైతులపై అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని మునిసిపల్ చైర్‌పర్సన్ పోకల జమున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ నేతృత్వంలో నిరసన తెలిపి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. జమున మాట్లాడుతూ లగచర్ల రైతుల భూములను లాక్కునేందుకు సీఎం రేవంత్‌రెడ్డి వారిని నానా ఇబ్బందులకు గురిచేస్తూ అక్రమ కేసులు బనాయించారని తెలిపారు. రైతుకు బేడీలు వేశారని విమర్శించారు. జైలులో నిర్బంధించిన రైతులను వెంటనే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

నర్మెటలో..

నర్మెట : సీఎం రేవంత్‌రెడ్డి ఆరాచకాల నుంచి లగచర్ల రైతులను కాపాడాలని, వారిని వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని కోరుతూ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆందోళన నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, నర్మెట, తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ, జడ్పీటీసీలు తేజావత్ గోవర్ధన్, మాలోత్ శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు ఆమెడపు కమలాకర్‌రెడ్డి, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు నీరేటి సుధాకర్, నాయకులు మంకెన ఆగిరెడ్డి, పగడాల నర్స య్య, బానోత్ శంకర్‌నాయక్, పాతూరి తిరుపతిరెడ్డి, గ్రామ అధ్యక్షులు నక్కల రవి, పండుగ మల్లేశం, జినుక రవీందర్, బాలు నాయక్, వస్పరి రాజు, సల్మాన్‌రెడ్డి, గుడికందుల నరహరి, కుంటి కమలాకర్, శనిగరం నరేశ్, బెడుదం సుధాకర్, కొండ బాలయ్య, రామస్వామి, బుద్ద భాస్కర్ పాల్గొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల : అక్రమంగా అరెస్టు చేసిన లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిప్రతం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధికార ప్రతినిధి చిలివేరు లింగం, నాయకులు దామెర ప్రభుదాస్, చెన్నూరి సంజీవ, తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, వంగ రామ రాజు, భూస యాదయ్య, యాటెల్లి ఉప్పలయ్య, తాళ్లపల్లి పోషయ్య, పాండ్యాల రాజు, ఎదునూరి నరిసింహులు, అంకం శ్రీనివాస్, మాటూరి రమేశ్, సుంకరి సారయ్య, ఫ్యాక్స్ డైరెక్టర్ సుంకరి రాజయ్య, నాయకులు చింతల జైపాల్, లకావత్ చందులాల్, కుమార్ పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : రైతులను గోసపెట్టే ఏ ప్రభుత్వం ఎంతో కాలం ఉండదని రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణ చందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి బీఆర్‌ఎస్ శ్రేణులు వినతిపత్రం అందించారు. లగచర్ల రైతులపై పెట్టిన కేసులను బేషరతుగా ఎత్తి వేయాలని వారు డిమాండ్ చేశారు. నాయకులు మల్లారెడ్డి, అనిల్‌రెడ్డి, అజీమ్, సిద్దిరాంరెడ్డి, శివకుమార్ గౌడ్, గోవర్దన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మధు, నరేందర్, ఉపేందర్‌రెడ్డి, కైసర్ పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : లగచర్ల రైతులపై కేసులు ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని బీఆర్‌ఎస్ మండల ఇన్‌చార్జి ఎర్రోళ్ల కుమార్‌గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి విధానాలకు నిరసనగా మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. మండల కో-ఆర్డినేటర్ విజయ్, నాయకులు కొర్ర రాజేందర్, దుబ్బాక హరీశ్‌గౌడ్, ముక్కు పరశురాములు, జిట్టె వీరస్వామి, బొంగు ఐలయ్య, ఇమ్మడిశెట్టి రఘురామ్, మహేందర్, ముప్పిడి సాంబ, కుమార్, రోహిత్ పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : ప్రజలకు పట్టెడు అన్నం పెట్టే రైతుకు సీఎం రేవంత్‌రెడ్డి బేడీలు వేయించాడని బీఆర్‌ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదేశం మేరకు లింగాలఘనపురంలో అంబేద్కర్ విగ్రహానికి పార్టీ శ్రేణులు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ఇన్‌చార్జి బస్వగాని శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చౌదరపెల్లి శేఖర్, నాయకులు గండి యాదగిరి, కరుణాకర్, ఎడ్ల రాజు, ఉడుగుల భాగ్యలక్ష్మి, బెజ్జం చంద్రయ్య, లింగాల వెంకటేశ్, కేమిడి యాదగిరి పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : లగచర్ల రైతులపై దమనకాండను నిరసిస్తూ బీఆర్‌ఎస్ నేతృత్వంలో స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిరసన తెలిపి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. మాజీ జడ్పీటీసీ మారపాక రవి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్ మాట్లాడుతూ లగచర్ల రైతులను వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేశ్‌కుమార్, నాయకులు ఇనుగాల నర్సింహారెడ్డి, లకావత్ చిరంజీవి, కనకం గణేశ్, మునిగల రాజు, కుంభం కుమార్, ఒగ్గు రాజు, బంగ్లా శ్రీనివాస్, మచ్చ భిక్షపతి, గుర్రం శంకర్, చిట్టిబాబు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : బీఆర్‌ఎస్ నేతృత్వంలో మండల కేంద్రంలో నిరసన తెలిపి అంబేద్కర్ విగ్రహానికి నాయకులు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ రాజుకుమార్, కడారి శంకర్, కే కుమార్, సింగపురం శ్రీధర్, నాయిని నరేశ్, గోలి కవిత పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : లగచర్ల రైతులపై ఆక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేసి వారిని జైలు నుంచి వెంటనే విడుదల చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ డిమాండ్ చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎఫ్‌ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల ఆశోక్‌రెడ్డితో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, నాయకుల కడుదుల కర్ణాకర్‌రెడ్డి, కారుపోతుల వేణు, కత్తి సైదులు, కటారి పాపారావు, కారుపోతుల వెంకటయ్య, గుగ్గిళ్ల యాకయ్య, ఎండీ నాసర్, ధరావత్ యాకూబ్, బానోత్ మహేందర్, లకావత్ సురేశ్, నాగరాజు, వెంకట్, దిండిగాల్ల వెంకన్న, పొన్నం యాకయ్య, ధర్మ వెంకన్న, వాసునాయక్, మామిండ్ల శోభన్‌బాబు, నీరటి సోమయ్య పాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : లగచర్ల రైతులపై అక్రమ కేసులను నిరసిస్తూ బీఆర్‌ఎస్ నాయకులు మండల కేంద్రంలో నిరసన తెలిపి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సింది రామోజీ, మాజీ మార్కెట్ చైర్మన్ పేరం రాము, సొసైటీ వైస్ చైర్మన్ మేటి సోమరాములు, మాజీ ఎంపీపీ ధరావత్ జ్యోతి, పట్టణ అధ్యక్షుడు మసురం వెంకటనారాయణ, పాలకుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దేశగాని సతీశ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు జక్కుల విజయమ్మ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్యా మంగ్యానాయక్, సయ్యద్ బాబర్, తుకారం, మందుల శిరీష్ పాల్గొన్నారు.

రాజవరంలో నిరసన తెలుపుతున్న నాయకులు

చిల్పూరులో..

చిల్పూరు : మండలంలోని రాజవరంలో మంగళవారం బీఆర్‌ఎస్ నేతృత్వంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు జనగామ యాదగిరి, కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి మలోత్ రమేశ్‌నాయక్, మాజీ మార్కెట్ డైరెక్టర్లు బత్తిని రాజన్‌బాబు, బైరగోని మల్లయ్య, నారగోని రాజు, రంగు రవి, మోటం రాజు, ఎడ్ల రాజేశ్, ఎడ్ల శ్రీను, ఇల్లందుల వెంకటస్వామి, కోటేశ్వర్, అసాద్‌పాషా, విష్ణు పాల్గొన్నారు.

లగచర్ల రైతులకు అండగా బీఆర్‌ఎస్ : ఎర్రబెల్లి

మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవరుప్పుల, డిసెంబర్ 17: లగచర్ల ఘటనలో గిరిజన రైతులకు బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. లగచర్ల రైతులపై రాష్ట్ర ప్రభుత్వ దమనకాండకు నిరసనగా మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్‌ఎస్ శ్రేణులు, రైతులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఎర్రబెల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అ భివృద్ధి లేకపోగా సమస్యలపై ప్రశ్నించే వారిపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయలేక విపక్షాలపై సీఎం రేవంత్‌రెడ్డి కక్షపూరిత విధానాలు అవలంబిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు పల్లా సుందరరాం రెడ్డి, బస్వ మల్లేశ్,ఏల సుందర్, చింత రవి, కొల్లూరు సోమయ్య, యూత్ మండల అధ్యక్షుడు నవీన్ నాయక్, జోగు సోమనర్సయ్య, బానోత్ రాజన్న, వంగ అర్జున్, గోలి ఉప్పల్ రెడ్డి, ఆలకుంట్ల యాద య్య, నీలారపు వేణు, రత్నాకర్‌రెడ్డి, తాటిపల్లి మహేశ్,లొడంగి వెంకన్న, తాళ్లపల్లి మహేశ్, తీగల సత్తయ్య, గిరియాదవ్, చింత సోమ య్య, యాదగిరి, ఐలమల్లు, బస్వ వెంకన్న, వీరాచారి, యాకూబ్‌పాషా, చిలుపురం సో మయ్య, పైండ్ల రవి, బాషిపాక అబ్బయ్య కారుపోతుల యాదగిరి, మరాఠి మల్లేశ్, అబ్బసాయిలు తదితరులు పాల్గొన్నారు.

దర్గ్యానాయక్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నేత తమ్మినేని వీరభద్రం, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, నాయకులు

యోధుడు దర్గ్యానాయక్‌కు కన్నీటి వీడ్కోలు

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని, మాజీ మంత్రి ఎర్రబెల్లి నివాళి

దేవరుప్పుల, డిసెంబర్ 17: తెలంగాణ రైతాంగ సాయుధపోరాట వీరుడు, శతాధిక వృద్ధుడు జాటోత్ దర్గ్యానాయక్‌కు ప్రజలు కన్నీటి వీడ్కోలు పలికారు. నాడు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, విస్నూరు దేశ్‌ముఖ్ రాపాక రామచంద్రారెడ్డి అరాచకాలను ఎదిరించి యోధుడు ఇకలేడనే విషయం తెలుసుకున్న కమ్యూనిస్టు పార్టీల నేతలు తరలివచ్చి నివాళులర్పించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, మాజీ ఎంపీ సీతారాంనాయక్, జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్, పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి, నాయకులు బిళ్ల తిరుపతి రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆదిసాయన్న, అరుణ, జీడి ఎల్లయ్య, సీపీఎం జనగామ, హనుమకొండ జిల్లాల కార్యదర్శులు మోకు కనకారెడ్డి, గాదె ప్రభాకర్‌రెడ్డి, నాయకులు ఎస్ వాసుదేవరెడ్డి, వెంకట్, సింగారపు రమేశ్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు అబ్బాస్, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి వెంకట్, సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రాజారమేశ్ తదితరులు దర్గ్యానాయక్ మృతదేహంపై పుష్పగుచ్ఛాలుంచి నివాళులర్పించారు. అంతిమ యాత్రలో పాల్గొని అమరవీరుడి పోరాటాలను గుర్తు చేశారు.

తలనీలాల ఆదాయం రూ.9.22 లక్షలు

పాలకుర్తి, డిసెంబర్ 17: మండల కేంద్రంలోని సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో తలనీలాలు పోగు చేసుకునేందుకు 2024-25 సంవత్సరానికి రూ.9 లక్షల 22 వేలు ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ మోహన్‌బాబు తెలిపారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర దేవాదాయ శాఖ కార్యాలయంలో వేలం పాట నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా అద్దంకికి చెందిన దాసరి నాగయ్య తలనీలాలు పోగు చేసుకునే హక్కు దక్కించుకున్నట్లు వెల్లడించారు. కొబ్బరిచిప్పలు పోగు చేసుకునే వేలంకు టెండర్ ఎవరూ వేయకపోవడంతో వాయిదా వేశామన్నారు. ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య పాల్గొన్నారు.

ప్రాధాన్యత రంగాలకు రుణాలు మంజూరు చేయాలి : కలెక్టర్

జనగామ చౌరస్తా, డిసెంబర్ 17 : ప్రాధాన్యత రంగాలకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా బ్యాంకర్లను కోరారు. మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో బ్యాంకర్లతో డీసీసీ/డీఎల్‌ఆర్సీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్‌తో కలిసి నిర్వహించారు. షేక్ రిజ్వాన్‌బాసా మాట్లాడుతూ మహిళా శక్తి, రైతు రుణాల మంజూరులో అలసత్వం ప్రదర్శించొద్దన్నారు. పౌల్ట్రీ, మిల్చ్ యానిమల్స్, మదర్ యూనిట్‌ల ఏర్పాటుపై లబ్ధిదారుల్లో ఆసక్తి ఉందని, వాటి రుణాల మంజూరుకు కృషి చేయాలని తెలిపారు. ఎంపీడీవో, తహసీల్దార్, బ్యాంకు కార్యాలయాల వద్ద కొత్తగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయాలన్నారు. లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీధర్ మాట్లాడుతూ 2024-25 వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యం రూ.4569.48 కోట్లు కాగా, రెండో త్రైమాసానికి రూ.2096.98 కోట్లతో 45.89 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. వ్యవసాయ రుణాలకు 52.55 శాతం, దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలకు 50.06 శాతం, ప్రాధాన్యత రంగాలకు 43.13 శాతం నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది లక్ష్యం రూ.4045.87 కోట్లకుగాను రూ.1745.13 కోట్లు ప్రాధాన్యత రంగాలకు మంజూరు చేయగా, అప్రాధాన్యత రంగాల లక్ష్యం రూ.523.74 కోట్లు అన్నారు. ఇందులో రూ.347.17 కోట్లతో 66.29 శాతం నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. డీఆర్డీవో వసంత, ఆర్బీఐ ఏజీఎం శ్రావ్య, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, డీఏవో రామారావు నాయక్ పాల్గొన్నారు.

కల్లు గీత కార్మికుల సంక్షేమంపై కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం

సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌కుమార్ గౌడ్

కొడకండ్ల, డిసెంబర్ 17 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా గీత కార్మికుల సంక్షేమానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని గౌడజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఎలికట్టె విజయ్‌కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గౌడ కమ్యూనిటీ భవనంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నర్మెట శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని విజయ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. వీరిలో 2,18,000 మందికి మాత్రమే ఐడీ కార్డులు జారీ చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి కాటమయ్య రక్షణ కిట్ కేవలం 10 వేల మందికి మాత్రమే ఇచ్చారని తెలిపారు. గీత వృత్తిదారులకు బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించాలన్నారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరిట గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్, జిల్లా అధ్యక్షులు తాళ్ల సోమనారాయణ గౌడ్, నాయకులు కమ్మగాని పరమేశ్వర్, గిరగాని సమ్మయ్య, పట్టపురం సదయ్య, పులి ప్రభాకర్, దేశగాని శ్రీశైలం, దండెంపల్లి సోమయ్య, ఎరుకల సైదులు, పొడిశెట్టి వెంకన్న, బాలగాని యాకయ్య, కోల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్‌ఎంల ముందస్తు అరెస్ట్

పాలకుర్తి, డిసెంబర్ 17: కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ సెకండ్ ఏఎన్‌ఎంలు హైదరాబాద్‌లో చేపట్టిన ధర్నాకు వెళ్లకుండా మండలంలోని సెకండ్ ఏఎన్‌ఎంలను మంగళవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బమ్మెర సెకండ్ ఏఎన్‌ఎం రంగినేని స్వరూప మాట్లాడుతూ వయస్సుతో నిమిత్తం లేకుండా సెకండ్ ఏఎన్‌ఎంలను పరీక్షలకు అనుమతించాలన్నారు. కాంట్రాక్ట్‌లో విధులు నిర్వర్తిస్తున్న వారిని క్రమబద్ధీకరించాలన్నారు. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్‌ఎంలు బండి వనజ, కవిత, సునీత, స్రవంతి, భాగ్య, చంద్రకళ, విజయ, మంగమ్మ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుడు సత్తయ్య మృతి

చిల్పూరు, డిసెంబర్ 17 : మండలంలోని క్రిష్ణాజిగూడేనికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు, మాజీ ఎంపీటీసీ సాదం సత్తయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పల్లగుట్టకు చెందిన వల్లపు శ్రీకాంత్ మృతి చెందగా అతిమ యాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏడవెల్లి కృష్ణారెడ్డి, నాయకులు జనగామ యాదగిరి, కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, రాజవరం మాజీ ఎంపీటీసీ ఎడ్ల శ్రీను పాల్గొన్నారు..

మృతుల కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

కొడకండ్ల, డిసెంబర్ 17 : మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు జవ్వాజీ వరకుమార్ మృతి చెందిన నేపథ్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మంగళవారం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మొండ్రాయిలో వివిధ కారణాలతో మృతి చెందిన దౌపాటి యాదమ్మ, దౌపాటి కొండయ్య, గాయపడిన మల్లెబోయిన అనిల్ కుటుంబాలను ఎర్రబెల్లి పరామర్శించారు. రామవరంలో మృతి చెందిన మచ్చ లక్ష్మీ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ, మాజీ మార్కెట్ చైర్మన్ పేరం రాము, సొసైటీ వైస్ చైర్మన్ మేటి సోమరాములు, మాజీ ఎంపీపీ ధరావత్ జ్యోతి, పార్టీ పట్టణ అధ్యక్షుడు వెంకటనారాయణ, పాలకుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దేశగాని సతీశ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు విజయమ్మ ఉన్నారు.

విద్యారంగ అభివృద్ధికి యూటీఎఫ్ కృషి

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 17 : రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధికి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) కృషి చేస్తున్నదని సంఘం రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు అధ్యక్షత వహించారు. రంజిత్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు బకాయిపడిన కరువు భత్యాన్ని విడుదల చేయాలని కోరారు. అనంతరం జఫర్‌గఢ్ మండలం సూరారం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మెంతుల శ్రీనివాస్ ఆ సంఘానికి రాజీనామా చేసి యూటీఎఫ్‌లో చేరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మడూరి వెంకటేశ్, ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్, కోశాధికారి చిక్కుడు శ్రీనివాస్, కార్యదర్శి కందుల శ్రీనివాస్, స్టేషన్ ఘన్‌పూర్ మండలం అధ్యక్షుడు కోరుకొప్పుల రాజు, జఫర్‌గఢ్ మండల ప్రధాన కార్యదర్శి భాను ప్రకాశ్ పాలొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా ఉండాలి

బచ్చన్నపేట, డిసెంబర్ 17 : ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా ఉండాలని అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో చేపట్టిన సర్వేను మంగళవారం ఆయన పరిశీలించారు. పింకేశ్‌కుమార్ మాట్లాడుతూ ఇండ్లులేని నిరుపేదలకు పక్కా ఇళ్లు నిర్మించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సేకరించిన వివరాలను ఇందిరమ్మ యాప్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో వెంకటరెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనాథ్‌రెడ్డి, పీఆర్‌ఏఈ రంజిత్, ఏపీవో కృష్ణ, పంచాయితీ కార్యదర్శి నరసింహాచారి పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లపై కేసు నమోదు

రఘునాథపల్లి డిసెంబర్ 17: పేకాట ఆడుతున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దూదిమెట్ల నరేశ్‌యాదవ్ తెలిపారు. మండలంలోని పత్తేషాపురం శివారు చౌడారం వెళ్లే రోడ్డులో కోళ్ల ఫారం పక్కన కేమిడి సుధాకర్, కత్తెరశాల దయాకర్, నోములు నర్సింహులు, నీల శ్రీనివాస్, బల్వీందర్‌సింగ్, మహిపాల్ పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందింది. దీంతో పోలీసులు తనిఖీలు నిర్వహించగా వీరిలో నలుగురు పరార్ అయ్యారు. కేమిడి సుధాకర్, కత్తెరశాల దయాకర్‌ను అదుపులోకి తీసుకొని వీరి వద్ద నుంచి రూ. 20 వేల నగదు, కారు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై తెలిపారు.